# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.15-05-2018.**

## <u>గంజాయి కలిగి ఉన్న నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.95/2017 సెక్షన్ 8(సి) మరియు 20 (బి) (2) (ఎ) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్** కేసులో నిందితుడైన విజయవాడకు చెందిన సిరపంగి ఇస్సాక్(35)కు, ఈ రోజు అనగా ది.15.05.2018న మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టు నిందితునకు 3 సంవత్సరముల జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.05.02.2017వ తేదిన మధ్యాహ్నం 3.30 గంటలకు నిందితుడు అయిన సిరపంగి ఇస్సాక్(35) విజయవాడ, రాణీగారి తోట, గీతానగర్ కట్టవద్ద గల స్మశాన వాటిక వద్ద చట్టానికి వ్యతిరేకంగా గంజాయి కలిగి ఉన్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు కృష్ణలంక ఎస్.ఐ శ్రీ టి.మురళీ గారు మరియు వారి సిబ్బందితో వెళ్ళి విచారించగా సదరు నిందితుని వద్ద 4 కేజీల గంజాయిని కలిగి ఉండగా అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ క్రమములో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ టి.మురళీ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడకు చెందిన సిరపంగి ఇస్సాక్(35)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి సుశీలా గోపాల్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, సి.ఎమ్.ఎస్ ఎ.ఎస్.ఐ శ్రీ ఎ.యమ్.ఎస్.రెడ్డి గారు, ఏడుగురు సాక్షులను ప్రవేశ పెట్టగా వారిని విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శ్రీ ఎ.వి.రవీంద్ర బాబు గారు, ఈ రోజు అనగా ది.15.05.2018న నిందితునకు 3 సంవత్సరముల జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---